విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి

ఉపాధ్యాయ వృతి పవిత్రమైనది..

ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి

ములుగు, సెప్టెంబర్ 6 : సమాజంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, దేశ భవిష్యత్‌ను నిర్ణయించే అలుపెరుగని కార్మికుడు ఉపాధ్యాయుడని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. మండల కేంద్రం ములుగులో పీఆర్టీయూ ములుగు మండలశాఖ అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పీఆర్టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుండు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు శశిధర్ శర్మ, జిల్లా ప్రధానకార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఎంతమో ఉదయభాస్కర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రావు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు మరువలేనివి

కొమురవెల్లి, సెప్టెంబర్ 6 : గ్రామాభివృద్ధికి కృషి చేసిన ఉద్యోగుల సేవలు మరువలేనివని రసూలాబాద్ మాజీ సర్పంచ్ పచ్చి మడ్ల స్వామిగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రసూలాబాద్‌లో బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి కిరణ్‌తో పాటు పాఠశాల హెచ్‌ఎం హరీశ్‌ను మాజీ సర్పంచ్ సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి బాల్ నర్సింహ్మ, మాజీ ఎంపీటీసీ కాయిత రాజేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

కొమురవెల్లి, సెప్టెంబర్ 6 : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మండలంలోని గురువన్నపేటకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గిరిబాబును శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు రమేశ్ ఆధ్వర్యంలో సన్మానించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ వలీ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి తదితరులు ఉన్నారు.

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

జగదేవ్‌పూర్ సెప్టెంబర్ 6 : భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు దాచారం కనకయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జగదేవపూర్ అలిరాజ్‌పేట గొల్లపల్లి గ్రామాల్లోని దెబ్బతిన్న పత్తి పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి చేలల్లో నీళ్లునిలిచి చెట్లు మురిగిపోతున్నాయని పత్తి పంట సాగుకు లక్షల్లో పెట్టుబడులు పెట్టి రైతులు ఆవేదనలో ఉన్నారని తెలిపారు. భారీ వర్షాలు వరదలకు దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమండ్ చేశారు.

కూటిగల్‌లో రైతు ఆత్మహత్యాయత్నం

నకిలీ విత్తనాలు అంటగట్టి మోసం చేశారని ఆవేదన

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 6 : ఫర్టిలైజర్ షాపు యజమాని నకిలీ విత్తనాలు అంటగట్టి మోసం చేశారని ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ధూళిమిట్ట మండలంలోని కూటిగల్‌లో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొమ్మ రాజుల రమేశ్ తనకున్న 3 ఎకరాల భూమిలో మక్కజొన్నను సాగు చేశారు. సాగుకు ముందు గ్రామంలోని ఫర్టిలైజర్ షాపులో తాను అడిగిన విత్తనాలు కాకుండా షాపు యజమాని వేరే రకం మక్క విత్తనాలు అంటగట్టినట్లు బాధిత రైతు తెలిపారు. ఎకరానికి సుమారు 40 క్వింటాళ్ల మక్కలు దిగుబడి రావల్సి ఉండగా, ప్రస్తుతం మక్క పంటను చూస్తే 15 క్వింటాళ్ల మక్కలు కూడా పండే టువంటి పరిస్థితులు లేవని, షాపు యజమాని ఇచ్చిన మక్క విత్తనాలు నకిలీవేనని తేలిపోయిందన్నారు. దీనిపై అతడిని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానాన్ని దాటవేస్తున్నట్లు రైతు వాపోయాడు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకపోయినా పట్టించుకోలేదన్నారు. నష్టపోయిన తనకు షాపు యజమాని నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. ఈ విషయమై ఏవో అఫ్రోజ్‌ను వివరణ కోరగా, రైతు పంటను సందర్శించి, విచారణ చేపట్టి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

మట్టి గణపతులనే పూజిద్దాం..

గజ్వేల్ : ప్రతాప్‌రెడ్డికి మట్టి గణపతిని అందజేస్తున్న కుమ్మర సంఘం నాయకులు

కొండపాక(కుకునూరుపల్లి) : తిప్పరం ప్రాథమిక పాఠశాలలో మట్టి గణపతితో విద్యార్థులు

గజ్వేల్, సెప్టెంబర్ 6 : పర్యావరణాన్ని కాపాడడంతో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజిద్దామని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతిని ప్రతాప్‌రెడ్డికి అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

మట్టి వినాయకుల పంపిణీ

మున్సిపల్ కార్యాలయం వద్ద ఉచితంగా మట్టి గణపతులను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, చైర్మన్ గోల్కొండ నర్సయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కౌన్సిలర్లు మెట్టయ్య, భాగ్యలక్ష్మి, చందన రవీందర్, నాయకులు శ్రీధర్, మల్లేశం, రాజు పాల్గొన్నారు.

మట్టి గణపతి తయారీపై అవగాహన

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 6 : మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దామనే ఉద్దేశంతో కుకునూరుపల్లి మండలంలోని తిప్పరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మట్టి గణపతి తయారీపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ రవి పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 6 : మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజిద్దాం అని 42 వార్డు కౌన్సిలర్ కాటం శోభ రఘురాం అన్నారు. వార్డులో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి, సెప్టెంబర్ 6 : పర్యవరణాన్ని పరిరక్షించకుందాం.. మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు చేత మట్టి విగ్రహాలను తయారు చేయించారు. ఉపాధ్యాయులు విఠల్, కృష్ణమూర్తి, రామచంద్రం, సురేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 6 : మద్దూరు మండలంలోని రేబర్తిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో రామ్మోహన్ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, నిర్మల, ఆశకార్యకర్తలు యశోద, కవిత, కనకలక్ష్మి పాల్గొన్నారు.

గజ్వేల్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్‌లో..

జగదేవ్‌పూర్ సెప్టెంబర్ 6 : మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని రక్షిద్దామని మాజీ ఎంపీపీ బాలేశంగౌడ్ అన్నారు. జగదేవ్‌పూర్ వినాయక ఆలయం వద్ద పేర్లనర్సింహులు ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అక్కన్నపేట, సెప్టెంబర్ 6 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎంఎన్‌హెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనంద్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీతో పాటు అక్కన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రిజిస్టర్లను తనిఖీ చేశారు. వెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ నారాయణరావు, డాక్టర్ శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమ్య, హెచ్ ఈవో నారాయణదాసు ఉన్నారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 6 : సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని 14వ వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్,ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవి కుమార్, వార్డు అధికారులు పద్మ, సాంబరాజు పాల్గొన్నారు.

శిథిల ఇల్లు కూల్చివేత

పట్టణంలోని 11వ వార్డులో శిథిలమైన ఇంటిని మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. వార్డుపరిధిలోని విమలకు చెందిన ఇంటిని జేసీబీ సహాయంతో కూల్చివేశారు. శిథిలమైన ఇండ్లలో ఎవరూ ఉండొద్దని, వారికి పునరావసం కల్పిస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, కో-అప్షన్ సభ్యుడు అయూబ్ తదితరులు ఉన్నారు.

అమరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలి

సిద్దిపేట, సెప్టెంబర్ 6 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరులో అమరుల వారి సంస్మరణ సభలను ఈనెల 10 నుంచి 17తేదీ వరకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నామని, ఈసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సంస్మరణ సభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. నాయకులు స్వామి, శేఖర్, రవి కుమార్, శీరిష, దాసరి ప్రశాంత్ పాల్గొన్నారు.

మెడికల్ షాపు ఎదుట రైతు ఆందోళన

సిద్దిపేట,సెప్టెంబర్ 6 : అవసరానికి భూమి తనఖా పెట్టి అప్పు తీసుకుంటే, తమకు తెలియకుండా ఉన్నభూమిని అమ్ముకొని తనకేం తెలియదని బుకాయిస్తున్నాడని ఆరోపిస్తూ బాధితులు అప్పు ఇచ్చిన వ్యక్తి మెడికల్ షాపు ఎదుట పురుగుల డబ్బాతో బైఠాయించి నిరసన తెలిపారు. బాధితుల తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణరావుపేట మండలం జక్కాపూర్‌కు చెందిన మ్యాకల కవిత - శ్రీనివాస్‌రెడ్డి దంపతులు తమ అవసరాల నిమిత్తం సిద్దిపేట పట్టణంలోని ఇమాంబాద్‌కు చెందిన తిరుపతి అనే వ్యక్తి వద్ద ఎకరం భూమి రిజిస్ట్రేషన్ చేసి తనఖా పెట్టి సుమారు రూ.6 లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఇటీవల తిరుపతి తనఖా పెట్టిన ఎకరం భూమిని బాధితులకు తెలియకుండా ఇతరులకు రూ.23 లక్షలకు విక్రయించాడన్నారు. విషయం తెలుసుకున్న తాము తిరుపతిని ఇటీవల నిలదీశామని, తాము తీసుకున్న వడ్డీ అప్పు పోగా మిగిలిన డబ్బులు ఇవ్వాలని బాధితులు తిరుపతికి చెందిన మెడికల్ షాపు ఎదుట పురుగుల మందు డబ్బాతో ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

గజ్వేల్, సెప్టెంబర్ 6 : గజ్వేల్ పట్టణ సమీపంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ ల్యాబ్‌కు సంబంధించిన మైక్రోస్కోప్, ల్యాబ్ పరికరాలు, స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ట్రస్టు చైర్మన్ లక్ష్మణ్, కోశాధికారి దుర్గాప్రసాద్, కార్యదర్శి మధు, ప్రధానోపాధ్యాయులు కరీమొద్దీన్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి సహకారం సంఘం కృషి

బెజ్జంకి, సెప్టెంబర్ 6: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రాథమిక సహకారం సంఘం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కోండూరి రవీందర్ రావు అన్నారు. మండలంలో గూడెం గ్రామ శివారులో కేడీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బాంక్‌ను బెజ్జంకి సింగిల్‌వీండో చైర్మన్ శరత్‌రావుతో కలిసి శుక్రవారం పునఃప్రారంభించారు. కాగా, సుల్తాన్‌పూర్ మాజీ సింగిల్‌వీండో చైర్మన్ అలువాల కోటిని డీసీఎంఎస్ డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు చైర్మన్ రవీందర్‌రావు ప్రకటించారు. తోటపల్లి గ్రామానికి చెందిన జాలరి సందరి లక్ష్మణ్ వరద నీటిలో గల్లంతై ప్రాణాలో కోల్పోగా మంజూరైన, రూ. ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు.

గీత కార్మికుల సంక్షేమానికి కృషి

చేర్యాల, సెప్టెంబర్ 6 : వృత్తిని నమ్ముకుని లక్షలాది మంది గీత కార్మికులు జీవనం సాగిస్తున్నారని వారి సంక్షేమానికి కల్లు గీత కార్మిక సంఘం కృషి చేస్తున్నదని కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ తెలిపారు. పట్టణంలోని వృత్తి సంఘాల కార్యాలయంలో శుక్రవారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బైరు మల్లయ్య 4వ వర్ధంతిని కేజీకేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించి, నివాళులర్పించారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

గజ్వేల్, సెప్టెంబర్ 6 : వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవాల్లో అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆర్డీవో బన్సీలాల్, ఏసీపీ పురుషోత్తంరెడ్డి సూచించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో వినాయక ఉత్సవ కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నిమజ్జనం జరిగే ప్రాంతాలు, వినాయకులు వెళ్లే రూట్‌మ్యాప్‌లపై చర్చించారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలు గజ్వేల్ పాండువుల చెరువు, ప్రజ్ఞాపూర్ ఊరచెరువు, ముట్రాజ్‌పల్లి బరి చెరువులను అధికారులు సందర్శించారు. సీఐ సైదా, ఆయా మండలాల తహసీల్దార్లు, విద్యుత్ ఏఈ, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యమంలో జిట్టా సేవలు మరువలేనివి

చేర్యాల, సెప్టెంబర్ 6 : తెలంగాణ మలిదశ ఉద్యమంలోజిట్టా బాలకృష్ణారెడ్డి చేసిన ఉద్యమం మరువలేనిదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బాలకృష్ణారెడ్డి మృతి చెందడంతో ఎమ్మె ల్యే ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం హైదరాబాద్‌కు తరలివెళ్లి జిట్టా పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు పరామర్శించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చేర్యాల, సెప్టెంబర్ 6 : మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన సొంరెడ్డి జనార్దన్‌రెడ్డికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం అందజేశారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి బాధాకరం

సిద్దిపేట, సెప్టెంబర్ 6 : జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి బాధాకరమని యువజన సంఘాల నాయకులు, కౌన్సిలర్ కల్వకుంట్ల మల్లికార్జున్, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిన నర్సింహులు అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని సిద్దిపేట యువజన సంక్షేమ కార్యాలయ ఆవరణలో నివాళులర్పించారు. యువజన సంఘాల నాయకులు స్వామి, అధికం రాజు, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

జిట్ట బాలకృష్ణారెడ్డి ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న జాలపల్లి గ్రామస్తులు

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 6 : ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మీసాగర్ ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి శుక్రవారం గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పం చ్ మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి 20కిపైగా ఇండ్లు కూలిపోయి నష్టపోయినట్లు తెలిపారు. జాలపల్లి-మాసిరెడ్డి గ్రా మాల మధ్య రోడ్డు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీనికితోడు గ్రామంలో రుణమాఫీ కానటువంటి రైతులు చాలా మంది ఉన్నారని వారికి వెంటనే రుణమాఫీ చేయించే విధంగా చూడాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి పలువురు అధికారులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. అంతేకాకుండా ఇండ్లు కోల్పోయిన వారిని ప్రభుత్వపరంగా ఆదుకోవడంతో పాటు రోడ్డు మరమ్మతులకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చినట్లు తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ సంపత్ నాయకులు ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించడంలో సర్కారు విఫలం

సమస్యలు తెలుసుకుంటున్న భరత్ కుమార్

చేర్యాల, సెప్టెంబర్ 6 : డివిజన్ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంతో పాటు మౌలిక వసతుల కల్పించడంతో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల బృందం శుక్రవారం మండలంలోని కడవేర్గు పాఠశాలను సందర్శించారు. అనంతరం భరత్‌కుమార్ మాట్లాడుతూ కొమురవెల్లి మండలంలోని రాంసాగర్ గ్రామం నుంచి చేర్యాల మండలం కడవేర్గు పాఠశాలకు రావాలంటే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేదన్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు రావడం లేదన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అరవింద్, హారిక, భానుతదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయి బేస్‌బాల్ జట్లు ఎంపిక

గజ్వేల్, సెప్టెంబర్ 6 : జిల్లా స్థాయి బేస్‌బాల్ జట్లను మున్సిపల్ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాల ప్రజ్ఞాపూర్‌లో శుక్రవారం ఎంపిక చేశారు. జిల్లా స్థాయి బేస్‌బాల్ జట్టుకు జిల్లా వ్యాప్తంగా 47 మంది బాలికలు, 75 మంది బాలురు ఎంపికలో పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారుల్లో 18 మంది చొప్పున బాల, బాలికలను జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 14,15,16 తేదీల్లో నిర్మల్ జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఆడనున్నట్లు జిల్లా బేస్‌బాల్ అధ్యక్షుడు నిమ్మ రంగారెడ్డి తెలిపారు. ప్రిన్సిపాళ్లు కాట రాయప్ప, విజయపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, బేస్‌బాల్ సెక్రటరీ మధుయాదవ్, ప్రవీణ్‌గౌడ్, పీఈటీలు వెంకటేశ్వర్లు, విజయరేఖ, రాజశేఖర్, మమత, విజయ్, విఠల్, మహేశ్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్, మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

చేర్యాల, సెప్టెంబర్ 6 : మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెం.984,985,987లోగల ప్లాట్ కోర్టు కేసులో ఉన్నదని దానిని రిజిస్ట్రేషన్ చేయాలని శుక్రవారం జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సబ్ రిజిస్ట్రార్ పై చిందులు వేశాడని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి మాట్లాడారు. కార్యాలయంలో అందరూ చూస్తుండగానే సబ్ రిజిస్ట్రార్ మనోహర్‌ను కొమ్మూరి బెదిరించే ప్రయత్నం చేశాడని, అధికార పార్టీకి చెందిన నాయకుడు అక్రమ పద్ధతుల్లో రిజిస్ట్రేషన్ చేయమనడం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్ ఘటనలకు సంబంధించి సీసీ పుటేజ్ పరిశీలించాలన్నారు. ఉన్నతాధికారులు తగు విచారణ చేపట్టి రిజిస్ట్రార్ మనోహర్, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, నాయకులు అరుణ్‌కుమార్, ముస్త్యాల ప్రభాకర్, అశోక్ ఉన్నారు.

పరామర్శ

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాక,సెప్టెంబర్ 6 : దుబ్బాక మున్సిపల్ పరిధిలోని (చెల్లాపూర్) 2వ వార్డు కౌన్సిలర్ గొనేపల్లి దేవలక్ష్మి సంజీవ్‌రెడ్డిలను శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల సంజీవ్‌రెడ్డి తండ్రి అంజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, కైలాష్, ఎల్లారెడ్డి, శ్రీనివాస్, జీడిపల్లి రవి, బండి రాజు తదితరులు ఉన్నారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), సెప్టెంబర్ 6 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామంలో ఉసికె మల్లయ్య మృతి చెందాడు. శుక్రవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్, బీఆర్ఎస్ అధ్యక్షుడు ఐయితం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. కాగా మిరుదొడ్డి మండల కేంద్రంలో మృతి చెందిన మొగుల్ల మల్లవ్వ కుటుంబానికి మాజీ వార్డు సభ్యురాలు ర్యాకం పుష్ప సహకారంతో నిత్యావసర సరుకులు అందజేశారు.

బెజ్జంకిలో..

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, సెప్టెంబర్ 6 : మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఐల పాపయ్య తల్లి వరలక్ష్మి ఇటీవల మృతిచెందింది. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మృతురాలి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ చింతలపల్లి సంజీవరెడ్డి, మామిడాల లక్ష్మణ్, తిరుపతి, రవి, పోచయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

కోహెడలో..

కోహెడ, సెప్టెంబర్ 6 : చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మండల మాజీ రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ పెనుకుల తిరుపతి గారి నానమ్మ ఓదమ్మ ఇటీవల మృతి చెందింది. శుక్రవారం ఏఐఎస్‌బీ రాష్ట్ర నాయకుడు గవ్వ వంశీధర్‌రెడ్డి తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, నాయకుడు కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

వెంచర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

దుద్దెడలో వెంచర్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 6 : కొండపాక మండలంలోని రాజీవ్ రహదారి పక్కన గల సప్తగిరి వెంచర్‌ను శుక్రవారం అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి ఇచ్చిన 10 శాతం స్థలంతో పాటు వెంచర్ రోడ్లు, వీధి దీపాలు, మురుగు కాల్వలు మొదలగు అభివృద్ధి పనుల గురించి నిర్వాహకులతో మాట్లాడారు. ఆమె వెంట సీపీవో వందనం, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పీఆర్ఏఈ తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణానికి వినతి

చేర్యాల, సెప్టెంబర్ 6 : మండలంలోని దానంపల్లి గ్రామం నుంచి నంగునూరు మండలంలోని నర్మెట్ట వరకు మూడు కిలోమీటర్ల మేరకు రోడ్డు నిర్మించాలని కోరారు. మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఎంపీ చామల సంబంధిత శాఖ ఈఈకి ఫోన్ చేసి రోడ్డు నిర్మాణ పనులకు ఎ